neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY



# కలెక్టరేట్ రహదారి సమీపంలో సానిటేషన్‌పై జిల్లా కలెక్టర్ ఆకస్మిక పరిశీలన

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కలెక్టరేట్ రహదారి సమీపంలో శానిటేషన్ పరిస్థితులను శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో శుభ్రత, చెత్త నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.రోడ్డు పక్కన చెత్త , నీటి నిల్వలు వంటి తదితర వాటిని పరిశీలించి సంబంధిత మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు సానిటేషన్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిరంతర శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా, పట్టణ పరిసరాల్లో పారిశుధ్యాన్ని కచ్చితంగా నిర్వహించడం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన వాతావరణం కోసం అధికారులు సమన్వయము తో కలిసి పనిచేయాలని సూచించారు.

# జిల్లాకు నియమితులైన రెవిన్యూ అదనపు కలెక్టర్ ఇ. వెంకటాచారి పదవీ బాధ్యతలను స్వీకరించారు.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో భూ పరిపాలన, ఆదాయ వనరుల నిర్వహణ, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజలకు అందించే రెవిన్యూ సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేసేందుకు నావంతు కృషి చేస్తానని అన్నారు.జిల్లా అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని, అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేస్తామని,ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించి, సేవలను సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తామని రెవిన్యూ అదనపు కలెక్టర్ తెలిపారు.





# రేషన్ దుకాణాల్లో పండగ వాతావరణం: ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ

## ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా హర్షం.. సన్న బియ్యంతో లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వు!

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

**షాద్‌నగర్, ఏప్రిల్ 10:**

వేసవి తాపం పెరుగుతున్న వేళ, అట్టడుగు వర్గాల ప్రజలకు ఊరటనిచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న కీలక నిర్ణయం క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తోంది. గోదాముల్లో నిల్వలు పుష్కలంగా ఉండటంతో, ప్రతి రేషన్ కార్డుదారునికి మూడు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసే ప్రక్రియ షాద్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది.?సందడిగా మారిన పంపిణీ కేంద్రాలు?సాధారణంగా నెలకు ఒకసారి జరిగే పంపిణీ కాకుండా, మూడు నెలల సరుకులు ఒకేసారి అందుతుండటంతో గ్రామాల్లోని, పట్టణాల్లోని రేషన్ దుకాణాలు పండగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. ఉదయం నుండే మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో దుకాణాల వద్దకు చేరుకుంటున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా డీలర్లు ముందస్తు ఏర్పాట్లు చేయడంతో పంపిణీ సాఫీగా సాగుతోంది.?సన్న బియ్యంపై పెరిగిన సంతృప్తి?ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం నాణ్యతపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యం వల్ల కలిగే ఇబ్బందులు తొలగి, నాణ్యమైన బియ్యం నేరుగా పేదవాడి కంచంలోకి చేరుతుండటంతో ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు వేనోళ్ల కొనియాడుతున్నారు.?ముఖ్య



విశేషాలు:?ఆర్థిక వెసులుబాటు: ఒకేసారి మూడు నెలల బియ్యం అందడం వల్ల నిరుపేద కుటుంబాలపై తాత్కాలికంగా ఆర్థిక భారం తగ్గింది.?ఆహార భద్రత: వేసవి కాలంలో పనుల ఒత్తిడి, ఎండల దృష్ట్యా పదే పదే దుకాణాలకు వచ్చే అవసరం లేకుండా ఆహార భద్రత చేకూరింది.?ప్రజల విన్నపం: ఇలాంటి ప్రజాహిత నిర్ణయాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.?"ఎండలు ముదురుతున్న సమయంలో మా గురించి ఆలోచించి మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. సన్న బియ్యం చాలా బాగున్నాయి. ప్రభుత్వానికి కృతజ్ఞతలు."--- స్థానిక లబ్ధిదారులు, షాద్‌నగర్.?మొత్తానికి, ప్రభుత్వాల సమన్వయంతో చేపట్టిన ఈ పంపిణీ కార్యక్రమం సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతూ, రేషన్ దుకాణాల వద్ద సంతృప్తికర వాతావరణాన్ని నెలకొల్పింది.

# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను త్వరగా పూర్తి చేయాలి.

## హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

## వడ్డేపల్లిలో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ తో కలసి అభివృద్ధి పనులు, శానిటేషన్ పరిశీలన.

## వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ పరిధిలోని 60వ డివిజన్‌లో వడ్డేపల్లి ప్రాంతాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు, శానిటేషన్ పరిస్థితులు, అలాగే వడ్డేపల్లి బండ్‌పై కొనసాగుతున్న పనులను పరిశీలించి, వాటిని సమర్థవంతంగా అమలు చేయడానికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)ను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని



ఆదేశించారు. అలాగే వడ్డేపల్లిలోని పబ్లిక్ టాయిలెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణను పరిశీలించారు.
అనంతరం వడ్డేపల్లి బండ్‌పై జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా ఈట్ స్ట్రీట్ పనులను పరిశీలించిన కలెక్టర్, నెలాఖరులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. సివిల్ మరియు హార్టికల్చర్ పనులను సమాంతరంగా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి, డి.ఎం హెచ్.ఓ డా. అప్పయ్య, ఈఈ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పీసీసీ,మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన .

## మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


శుక్రవారం హైదరాబాద్ లో మాజీ రాజ్యసభ సభ్యులు కే.వీ.పీ రామచంద్రారావు, తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు ,ఉత్తమ్ కుమార్ రెడ్డి, ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ . ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ఇటీవల రాయ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చెస్ పోటీల్లో ప్రపంచ రికార్డు సాధించిన మనువడు కొండా శ్రేయాన్ష్ మురళీ కృష్ణ పటేల్ ను వారికి పరిచయం చేయడం జరిగింది.
త్వరలో వరల్డ్ బుక్ ఆఫ్ లండన్ ద్వారా బ్రిటిష్ పార్లమెంట్లో సత్కారంతోపాటు సర్టిఫికెట్ ను పొందనున్ననట్లు మంత్రి సురేఖ తెలిపారు.ఈ సందర్భంగా వారు కొండా శ్రేయాన్ష్ మురళీ కృష్ణ పటేల్ ను అభినందిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మరింత గౌరవం తీసుకురావాలని కొండా శ్రేయాన్స్ మురళీకృష్ణ పటేల్ ను ఆశీర్వదించారు.



# ఆర్ట్స్ కళాశాల సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ రెండవ, నాలుగవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల ప్రారంభాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, పరీక్షలు మే 16వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మొదటి విడత పరీక్షలు, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండవ విడత పరీక్షలు నిర్వహించబడతాయని వివరించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని విధాల చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు.పరీక్షలలో అక్రమాలకు తావు లేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి సదుపాయం సమకూర్చినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం అర్థగంట ముందు కళాశాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు పరీక్షల నిర్వహణ అధికారి సుధీర్, శ్రీదేవి, ఆశీర్వాదం, జితేందర్, ఆదిరెడ్డి,



# హన్మకొండ కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు చేసిన.

## టాస్క్ ఫోర్స్ పోలీసులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


ఆన్లైన్లో బెట్టింగ్ నిర్వహిస్తున్న నిర్వాహకుడు గట్ల రాజేష్ తో పాటు మరో 11 మంది పందెం రాయుళ్ల అరెస్ట్.క్రిక్666.లైవ్ (జతీఅఓ666.శ్రీఅజవ) వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో భారీగా ఐపీఎల్ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు పోలీసుల గుర్తింపు.పట్టుబడిన నిందితుల వద్ద నుంచి రూ.1,06,000 నగదు, 12 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ బృందం.తదుపరి విచారణ నిమిత్తం అరెస్ట్ అయిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును కేయూసీ పోలీసులకు అప్పగింత.వరంగల్, హన్మకొండ, జనగామ ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ ఉద్యోగులు, కూలీలే లక్ష్యంగా సాగుతున్న క్రికెట్ బెట్టింగ్ దందా.ఆన్లైన్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఏ. మధుసూదన్.



## స్మశాన వాటికు రక్షణ గోడ ఏర్పాటు చేయాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి పైడిమెట్ట మాదిగుల స్మశాన వాటిక కు రక్షణ గోడ లేక చాలా భూమి అన్యాక్రంతం అయ్యుంది. చుట్టు ప్రక్కల ప్రజలు, ఇసుక కార్మికులు పలు విధాలుగా ఉపయోగించుకుంటున్నారని అచ్చట సమాధులను పశువులు, బర్రెలు ధ్వంసం చేస్తున్నాయి. దీనివల్ల ఎవ్వరైనా చనిపోయినప్పుడు సమాధి చేయుటకు వెళ్ళుటకు చాలా ఇబ్బంది పడుచున్నాము.కావున పైడిమెట్ట గ్రామమాదిగుల ఆవేదన ను అర్థం చేసుకుని స్మశాన వాటికకు రక్షణగా ప్రహరీ గోడ నిర్మించుటకు నిధులు మంజూరు చెయ్యమని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి ని, బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ను కోరడమైనది. అందుకు సంబందించిన పత్రాలను ఎంపీ కార్యాలయం నకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పాక జవహర్ విజయానంద కుమార్,, బిజెపి సీనియర్ నాయకులు బెనర్జీ తూర్పుగోదావరి జిల్లా బీజేపీ ఆఫీస్ ఇంచార్జ్ రవిశంకర్, బిజెపి నాయకులు మల్లిపూడి రాజేష్ పాల్గొన్నారు.





## తాడిపూడి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి రైతులు తాము పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించి, రైతుకు ధాన్యం అమ్మిన 24 గంటల్లోపు డబ్బు చెల్లించే విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు పేర్కొన్నారు. తాడిపూడి గ్రామం లో రైతు సేవ కేంద్రం వద్ద శుక్రవారం ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లను రైతులకు తెలిపారు. కాళీ సంచులు కేటాయింపు, ఎప్పటికప్పుడు ధాన్యం తరలించి రైతు ఖాతాల్లోకి డబ్బు వచ్చేలా చర్యలు తిసుకుంటా మన్నారు. పండించిన చివరి దాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యంత్రాలను మరియు టర్పాలిన్ లను కూడా అందిస్తున్నా మన్నారు. రైతులెవరు దళారులు మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. వ్యవసాయ అధికారి రుచిత మాట్లాడుతూ రైతులకు సరిపడా నాణ్యమైన గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఇష్టం వచ్చిన మిల్లుకి ధాన్యాన్ని తరలించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని రుచిత పంచాయతీ కార్యదర్శి తానేటి నవీన, సొసైటీ డైరెక్టర్ నామా రంగయ్య, స్థానిక నాయకులు సిద్ధన రాధాకృష్ణ, తిరుమలశెట్టి సత్య నారాయణ, వీరిశెట్టి రాంబాబు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు



## గాయపడిన బిజెపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి ఇటీవల రోడ్డు ప్రమాదంలో లో గాయపడిన తాళ్లపూడి మండల బిజెపి అధ్యక్షులు ఇండుగుల రామకృష్ణ ని వేగేశ్వరపురం వారి స్వగృహంలో కలిసి పరామర్శించిన ఎమ్మెల్యేముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా రామకృష్ణ అనే ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్, మద్దిపట్ల శివరామకృష్ణ కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు , బేతిన నారాయణ తాళ్లపూడి మండల సీనియర్ టిడిపి నాయకులు , కైగాల శ్రీనివాస్, అంబటి కృష్ణమూర్తి మల్లీపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల మేరకు ఇసుక తవ్వకాలు జరగాలి ఆర్డీవో ఆనందరావు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి ఓపెన్ రీచ్బిల్లో గాని, బోట్ మెన్ సొసైటీ లు నిర్వహించే రీచ్లో గాని నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక తవ్వకాలు, రవాణా సాగించటం నేరంగా పరిగణిస్తామని కొవ్వూరు ఆర్డీవో కె.ఆనందరావు హెచ్చరించారు. ఈ మేరకు ఆయన తాళ్లపూడి మండలం లోని తాళ్లపూడి తాడిపూడి రీచ్ లను పరిశీలించారు. తాళ్లపూడి నుండి వచ్చిన ఫిర్యాదులు మేరకు ఆర్డిఓ తాళ్లపూడి మండలం లోని ఇసుక రీచ్ లు పరిశీలించినట్లు సమాచారం. ఆర్డిఓ తోపాటు తహసిల్దార్ లక్ష్మీ లావణ్య . ఆర్ ఐ రామకృష్ణ ఉన్నారు





## అనుమతులకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు పై ఫిర్యాదు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం లో ఇసుక ర్యాంపులు అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెవ్వూరి రాము ఎక్స్ ఎంపీటీసీ కృష్ణమోహన్ మండల తాసిల్దార్ లక్ష్మీ లావణ్య వినతి పత్రం అందజేశారు. తాళ్లపూడి మండలం లో ఇసుక ర్యాంపుల్లో అనుమతులకు విరుద్ధంగా గోదావరి నదిలో ఇసుక అక్రమంగా తవ్వేస్తున్నారని ఇసుకను లారీలకు లోడ్ చేయడానికి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమయం ఉందని విరుద్ధంగా రాత్రి సమయంలో కూడా ఇసుకను తరలిస్తున్నారని లారీలకు అధికలోడు వేస్తున్నారని దీని ద్వారా రోడ్డుపై ఇసుక జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయని గోదావరి నదిలో గ్రావెల సహాయంతో రోడ్డు బాటలు వేస్తున్నారని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో కి అందజేశారు.




## కాపవరంలో లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి రైతులు తాము పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించి, రైతుకు ధాన్యం అమ్మిన 24 గంటల్లోపు డబ్బు చెల్లించే విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు పేర్కొన్నారు. కాపవరం గ్రామం లో రైతు సేవ కేంద్రం వద్ద శుక్రవారం ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లను రైతులకు తెలిపారు. కాళీ సంచులు కేటాయింపు, ఎప్పటికప్పుడు ధాన్యం తరలించి రైతు ఖాతాల్లోకి డబ్బు వచ్చేలా చర్యలు తిసుకుంటా మన్నారు. పండించిన చివరి దాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యంత్రాలను మరియు టర్పాలిన్ లను కూడా అందిస్తున్నా మన్నారు. రైతులు ఎవరు దళారులు మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల వైస్ ప్రెసిడెంట్ ఏరు బండి వీర వెంకట్రావు ఎంపీటీసీ ఏరి బండి సురేష్ టిడిపి గ్రామ అధ్యక్షులు పెండ్యాల శీను జనసేన గ్రామ అధ్యక్షులు చీకట్ల సతీష్ మాజీ సర్పంచ్ సుంకర సత్యనారాయణ కొక్కిరిపట్టి రాజు చౌటుపల్లి సూర్యనారాయణ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు కేంద్రం ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరురైతులు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమశీ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కొవ్వూరు మండలం ఆరికిరేవుల గ్రామంలో శుక్రవారంరైతు సేవ కేంద్రంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుధాన్యం కొనుగోలు కేంద్రం ని ప్రారంభించి ధాన్యం లోడుకు జెండా ఊపి ప్రారంభించారు నవధాన్యాల కిట్టును రైతులకు అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర అందించడం కోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు ఎవరు దళారులు నమ్మి మోసపోవద్దని రైతు కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని అమ్మాలని ఆయన తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏడి శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి ఎం గంగాధర్ దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్ , మద్దిపట్ల శివరామ కృష్ణ కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ ఆరికిరేవుల సొసైటీ అధ్యక్షులు , చావా శ్రీనివాస్ , , వట్టికూటి వెంకటేశ్వర రావు గోరిజాల సురేష్ గెడ్డం విలియమ్స్ వరిగేటి కాంతరాజు , మేకల శ్రీను, యనమదల శివరామ ప్రసాద్ మద్దుకూరి సత్యనారాయణ , మల్లిన రవీంద్ర , చావా సత్యనారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించారు

కొవ్వూరు నీలగిరి వద్ద ప్రతినిధి

కొవ్వూరు అంటరానితనం కుల వివక్షత లను రూపుమాపి భావితరాలకు బంగారు బాటలు వేయాలని ఆలోచనతో, ఎన్నో అవమానాలను ఎదుర్కొని దేశంలోనే గొప్ప మేధావిగా కీర్తిని పొంది సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులను కల్పించే భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంగన్వాడి సూపర్వైజర్ ఉదయభాను అన్నారు. అంబేద్కర్ ప్రజా సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు కొవ్వూరు పట్టణంలోని నాలుగో వార్డ్ నందు అంగన్వాడి కార్యకర్తలఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ బొంతా శ్యామ్ రవి ప్రకాష్ మాట్లాడుతూ పౌష్టిక ఆహార లోపంతో నలుగురు బిడ్డలు మరణించరని భార్య రమాబాయి భర్త చదువు కోసం కూలి పనులు చేస్తూ డబ్బులు పంపించేవారని , తన భర్త చదువు భావితారాలకు మార్గదర్శకం కావాలనే ఆమె సంకల్పంతో దేశంలో షెడ్యూల్ కులల భవిష్యత్ కోసం ఆరోగ్యని కూడా పాటించుకొనకుండా తన ప్రజలకు ఆశా కిరణాలుగా నిలిచరని పేర్కొన్నారు ఆమె కూడా కేవలం 34సంవత్సరలకే మరణించరని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమానమేనని , భారత రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించడం జరిగిందన్నారు, తన బిడ్డలగా ఏ బిడ్డ పౌష్టికాహార లోపంతో మరణించకూడదని స్త్రీ శిశు సంక్షేమం శాఖ ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందించాలని భారత రాజ్యాంగంలో పొందుపరిచ్చారని అందరికి ఉచిత విద్యా అందించాలని అంబేద్కర్ విద్యా హక్కు ను కల్పించరాని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్లు. దుర్గ మణి బి ప్రేమ కుమారి, సిహెచ్ . దుర్గ దేవి,ఉషా లక్ష్మి,ఝాన్సి రాణి ,గోడి నీలమ్మ, బొంత కిషోర్, తదితరులు పాల్గొన్నారు




## సీఎం సహాయనిది ప్రజా ఆరోగ్యానికి భరోసా

కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు : ప్రజా ఆరోగ్యానికి భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుంది అని దీని ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కొవ్వూరు మండలం మద్దూరు మద్దూరు, లంక వాడపల్లి కుమారదేవం చిడిపి పెనకనమెట్ట వేములూరు గ్రామానికి గ్రామానికి చెందిన 10మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 5,53,083/- ల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ముప్పిడివెంకటేశ్వరరావు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ అనుపిండి చక్రధర రావు , , అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ , దాయన రామకృష్ణ , టిడిపి కొవ్వూరు పట్టణ అధ్యక్షులు అర్జిల్లి రామకృష్ణ , కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కళాధర్ చక్రవర్తి , కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు మద్దూరు సొసైటీ అధ్యక్షుడు నాయుడు వీర్రాజు బిజెపి కొవ్వూరుమండల అధ్యక్షురాలు దేగల సునీత , టిడిపి మండల వైస్ ప్రెసిడెంట్ ఎరుబండి వీర వెంకట రావు కెవికె రంగారావు సోమలక్ష్మి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాభవన్ మరియు ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతి హైమదగూడ డబుల్ బెడ్‌రూమ్ షాపుల వేలం ఆపాలని లబ్ధిదారుల డిమాండ్

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

హైమద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. కాలనీలోని షాపుల (షట్టర్ల) వేలంపాటను నిలిపివేయాలని కోరుతూ ఈరోజు లబ్ధిదారులు మరియు డైరెక్టర్లు భారీ ఎత్తున వినతి పత్రాలు సమర్పించారు. హైమద్‌గూడ ఫేస్-1కు చెందిన అన్ని బ్లాకుల డైరెక్టర్లు మరియు లబ్ధిదారులు కలిసి ఈరోజు ప్రజాభవన్‌ను సందర్శించారు. అక్కడ చెన్నారెడ్డి కలిసి, కాలనీలోని షట్టర్లను వేలం వేయవద్దని, తద్వారా లబ్ధిదారులకు కలిగే ఇబ్బందులను వివరించారు. ఈ మేరకు వారికి ఒక వినతిపత్రాన్ని అందజేశారు. మరోవైపు, ఫేస్-2కు చెందిన అన్ని బ్లాకుల డైరెక్టర్లు మరియు ప్రెసిడెంట్లు కలిసి మేడ్చల్-మల్కాజిగిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి కలిశారు. షట్టర్ల వేలంపాట నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఆయనకు దరఖాస్తు సమర్పించారు. సామాన్య లబ్ధిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వేలం ప్రక్రియను నిలిపివేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాలనీ వాసుల జీవనోపాధికి మరియు స్థానిక అవసరాలకు ఇబ్బంది కలగకుండా, ప్రభుత్వం ఈ వేలంపాట నిర్ణయాన్ని పునరాలోచించాలని డైరెక్టర్లు మరియు లబ్ధిదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.





## మండుటెండలో చల్లని ఊరట: షాద్‌నగర్‌లో ఘనంగా మజ్జిగ పంపిణీ

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

వేసవి భానుడి భగభగలకు అల్లాడిపోతున్న బాటసారులకు షాద్‌నగర్ పట్టణంలో చల్లని ఊరట లభించింది. సామాజిక బాధ్యతతో చేపట్టిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది.?సేవా దృక్పథంతో ముందుకు..?పరిగి రోడ్డులోని పోచమ్మ గుడి సమీపంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి దాత ఆగిరు శ్రీనివాస్ ఆర్థిక సహకారం అందించారు. మండుతున్న ఎండలో ప్రయాణిస్తున్న బాటసారులకు, కార్మికులకు ఇది చాలా ఉపయోగపడుతుంది ?ముఖ్య అతిథుల సందేశం?ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. కేవలం రాజకీయాలే కాకుండా, ప్రజా సేవలోనూ తాము ముందుంటామని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.?"దాతృత్వం అనేది మనిషికి ఉండాల్సిన గొప్ప గుణం. ఎండ తీవ్రత దృష్ట్యా ఆగియ శ్రీనివాస్ గారు చేసిన ఈ మజ్జిగ దానం ఎంతో మందికి ఉపశమనాన్ని కలిగిస్తోంది."?పాల్గొన్న ప్రముఖులు?ఈ సేవా కార్యక్రమంలో బిజెపి నాయకులు మఠం రిషికే శ్ సామాజిక కార్యకర్త నీల రవీందర్, లతో పాటు హరీష్, శివకుమార్, సుధాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# మియాపూర్ బస్ డిపో 2 వద్ద డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ





### పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్..

**మియాపూర్ నీలగిరి వార్త..**

శుక్రవారం రోజు మియాపూర్ బస్ డిపో వద్ద ఆర్.టి.సి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్షులు కాంతి కిరణ్,ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు కాంచన కృష్ణ, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ ఫౌండర్ థామస్, యూనియన్ సెక్రటరీ యాదయ్య, విజిలెన్స్ ఆఫీసర్ మహంకాళి, డిపో మేనేజర్ వెంకటేష్, డిపో సెక్రటరీ లక్ష్మయ్య , ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు నాగరాజు, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు లతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం మనకు ఎంతో గర్వకారణమన్నారు, అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక సిద్ధాంతమని, ఆయన మనకు సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలను అందించిన మహనీయుడని , శిక్షణ పొందండి, పోరాడండి, సంఘటితమవండి అనే ఆయన సందేశం నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన కృషి అపారమైనదని , అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు, ఆయన విగ్రహం ఒక శిల్పం కాదని, ఆయన ఆశయాలకు ప్రతీకని, ఆయన జీవితం దేశానికి ఆదర్శమని, అంత గొప్ప వ్యక్తిని ఓడగొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని,అనేక రకాలుగా వివక్షకు గురిచేశారన్నారు, దేశం మంతా ఒక్కటిగా ఉండాలనే ఆయనే సిద్ధాంతాలను అమలు చేస్తున్నది ఒక్క బీజేపీ మాత్రమేనని, మన కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే కాకుండా అత్యున్నత పురస్కారం భారతరత్న ఇచ్చి ఆయనకు గౌరవించిందన్నారు,2018 లో ఆగిపోయిన విగ్రహ ఆవిష్కరణ మరల ఈరోజు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, పాల్గొన్న అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, వేణు గోపాల్ యాదవ్, గణేష్ ముదిరాజ్, విజయేందర్, పద్మ, శ్రీనివాస్ యాదవ్, జె.శ్రీనివాస్, సురేష్, రాము, శ్రీనివాస్, చందు, ఆంజనేయులు, పట్టాభిరామ్, భాష శివా, మన్యం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ "ఎడ్యుకేట్ , ఎగిటెట్, ఆర్గనైజ్" అనే మంత్రం కేవలం మాటలు మాత్రమే కాకుండా, అది ఒక శక్తివంతమైన ఉద్యమం మరియు తరతరాలకు స్ఫూర్తినిచ్చే జీవన విధానం అని పేర్కొన్నారు. శుక్రవారం రోజు మియాపూర్ డివిజన్‌లోని మియాపూర్ బస్ డిపో వద్ద నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా, ఒక మహా విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాకిరణం, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని, ఆయన కలల భారతదేశాన్ని నిర్మించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అదనంగా, అంబేద్కర్ జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుందని, ఎలాంటి కష్టాలు, అణచివేతలు ఎదురైనా సంకల్పం మరియు విద్యతో సమాజంలో మార్పు సాధ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సామ్రాట్, కోటేశ్వరరావు, కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, కట్ల శేఖర్ రెడ్డి, తాండ్ర రాంచందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్, నరేందర్ ముదిరాజ్, రవికుమార్ గౌడ్, దివాకర్ రెడ్డి, నర్సింగ్ రావు, మన్నే విజయ్ ముదిరాజ్, శామ్యూల్, కృష్ణ,వంశీ ,రాజేష్,చారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా స్వామ్య బద్దంగా గెలుపొందిన బిఆర్ఎస్ కౌన్సిలర్లపై చిన్న చూపా!

### - జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన కౌన్సిలర్లు

**తాండూరు, ఏప్రిల్ 10 నీలగిరి వార్త**

: ప్రజా స్వామ్య బద్దంగా గెలుపొందిన బిఆర్ఎస్ కౌన్సిలర్లపై చిన్న చూపా అని మండిపడ్డారు. తాండూరు మున్సిపల్‌లో అధికార పార్టీ ఏకపక్షంగా పాలన చేస్తోందని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు విమర్శించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన రంజాన్ పండగ సమయంలో ప్రభుత్వం పంపిణీ చేసిన తోఫాను బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్లతో కాకుండా కాంగ్రెస్ పార్టీ నుంచి ఓడిపోయిన అభ్యర్థులతో పంపిణీ చేయించారని పిర్యాదు లో పేర్కొన్నారు. అదేవిధంగా పేదలకు పంపిణీ చేయాల్సిన డబుల్ బెడ్ రూంల విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ఓడిపోయిన అభ్యర్థుల నుంచి లబ్ధిదారుల ఎంపిక చేసిన వారికే ఇళ్లను కేటాయించేలా యత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఓట్లతో గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల పట్ల ప్రజా పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా స్వామ్య విరుద్ధ పాలనకు పాల్పడుతుందని ఆరోపించారు. మున్సిపల్‌లో ఏ కార్యక్రమం చేపట్టిన ప్రోటోకాల్ పాటించడం లేదని పిర్యాదులో పేర్కొన్నారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని కోరారు.



## త్వరలో షాద్ నగర్ మున్సిపాలిటీ ఇంటికి ఇంటికి పిఎన్జీ గ్యాస్ కనెక్షన్

### షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 23వార్డులో షాద్నగర్ మున్సిపాలిటి డిపిఎన్జీ ( డొమెస్టిక్ పైపుడ్ నేచురల్ గ్యాస్ ) అండర్ గ్రౌండ్ గ్యాస్ పైప్ లైన్ సిస్టమ్ ఏర్పాటులో భాగంగా పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్యాస్ పిఎంజి కనెక్షన్ బరువున్న సిలిండర్లతో ఇబ్బంది పడకుండా, నేరుగా పైపు ద్వారా మీ వంటింటికి సురక్షితమైన గ్యాస్ సరఫరా. అత్యంత భద్రతా ప్రమాణాలతో, 24/7 అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంటయ్య, కాలనీ వాసులు , కల్వ యాదగిరి,శేఖర్, అగ్గనూర్ నందు,కాపర్తి ప్రవీణ్, కైలాష్ నాథ్,పానుగంటి వెంకటేష్, మల్లేష్, రాకేష్, మాధవచారి,గంతల శివ రాజ్,తదితరులు పాల్గొన్నారు..



## మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసంను పెంపొందిస్తాయి..

### రాగం హరిశంకర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ పరిధిలోని నాగార్జున గ్రామర్ హై స్కూల్‌లో న్యూ మోంక్స్ కుంగ్-ఫూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో కుంగ్-ఫూ బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 226-నల్లగండ్ల డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సుమారు 40 మంది విద్యార్థులకు తదుపరి స్థాయి బెల్టులు, ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కుంగ్-ఫూ వంటి శిక్షణలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంచుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు నిరంతర సాధనతో ఉన్నత స్థాయిలకు ఎదిగి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కుంగ్-ఫూ నైపుణ్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చిన్న వయస్సులోనే ఈ తరహా శిక్షణ పొందడం వారి సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కొరస్పాండెంట్ కె. శ్రీనివాస్ శంకర్, ప్రధానోపాధ్యాయురాలు కె. శిరీష, తెలంగాణ కుంగ్-ఫూ అసోసియేషన్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఎన్. బాలరాజు యాదవ్, రంగారెడ్డి జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ జి. రమేష్, మహబూబ్‌నగర్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కె. సత్యం, బ్రూస్ లీ కుంగ్-ఫూ ప్రతినిధి నందు, హైదరాబాద్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఏ. యోగేశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సెల్ ఫోన్ మరియు యూనిఫాము లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం ద్వారా అందించిన సెల్ఫోన్లను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అందించారుఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు, మెరుగుపరచడం కోసము అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లకు, బ్లాక్ కోఆర్డినేటర్ కు 5జి ఫోన్లు అందించడం జరిగింది బాలల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుంది అన్నారు – అంగన్వాడీ సిబ్బంది గ్రామీణ స్థాయిలో పిల్లల పోషణ, ఆరోగ్యం, విద్యాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారనీ కొనియాడారు– సూపర్వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లకు అందించిన మొబైల్ ఫోన్లు వారి సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి దోహదపడతాయనీ తెలియజేశారు.– పిల్లలకు యూనిఫాము లు పంపిణీ చేసినారు వారి కి పూర్వ ప్రాథమిక విద్యాపై ఆసక్తిని పెంచుతాయనీ మరియు ప్రైవేటు స్కూలుకు దీటుగా అంగన్వాడీలను తీర్చిదిద్దుతున్నాము అని చెప్పడం జరిగింది, ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు– అంగన్వాడీ లను మరింత గొప్పగా తీర్చిదిద్దటానికి నా వంతు సహకారం ఉంటుందని ఐసిడిఎస్ దేవరకొండ ఆఫీసులో మీటింగ్ హాలు నిర్మించడానికి– ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, సిడిపిఓ ఎం. చంద్రకళ సూపర్ వైజర్ లు, పున్న వెంకటేశ్వర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




## మూడవ రోజుకు చేరిన ఆర్టిజన్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

**దేవరకొండ నీలగిరి వార్త**

కొండమల్లెపల్లి పట్టణంలో విద్యుత్ శాఖ ఆర్టిజన్ ఉద్యోగులు నిర్వహించిన సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులకు వెంటనే ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, 2026 వేతన సవరణను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఆర్టిజన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పరిష్కరించాలన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేయకుండా, ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు...







## ఉపాధి హామీపనులు ప్రారంభం 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి పనులను ప్రారంభించిన గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 10**

మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని 2026–2027 ఆర్థిక సంవత్సరానికి గాను ఎంపిక చేసిన పని ప్రదేశాల్లో ఉపాధిహామీ పనులను గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి ప్రారంభించారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2026–2027 ఆర్థిక సంవత్సరానికి గాను గుర్తించిన పనులను, ఉపాధిహామీ పథకానికి అరులైన ప్రతి ఒక్కరు పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధిహామీ కూలీలు,కు మెట్లు, కు తగు సూచనలు చేస్తూ ఈపథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు పనిచేసే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకొని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జరిగే ఈ పని, జాబ్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారులు ఈ ఆర్థిక సంవత్సరంలో 125 రోజులపాటు పనిదినాలు ఉపయోగించుకునే అవకాశం ఉందనితెలిపారు,ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు, మేటు సురభి రమేష్, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



## బిస్మిల్లా న్యూ ట్రెండ్ ను ప్రారంభించిన నజీర్ మౌలానా





**యువత వ్యాపార రంగంలో రాణించాలి**

**ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి**

**షేక్ ఇబ్రహీం ను అభినందించి శు భాకాంక్షలు**

**తెలియజేసిన**

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్**

**ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా**

**దేవరకొండ నీలగిరి వార్త**

మారుతున్న కాలానికి అనుగుణంగా వస్త్ర ప్రపంచంలో వస్తున్న మార్పులను గమనిస్తూ వస్త్ర వ్యాపారాన్ని కొనసాగించాలని కొండమల్లేపల్లి ఏడవ వార్డు సభ్యుడు నజీర్ మౌలానా, ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్ , ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా లు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి విష్ణు కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బిస్మిల్లా న్యూ ట్రెండ్ వస్త్ర దుకాణాన్ని వారు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు ఇష్టమైన సరసమైన ధరలతో కూడిన వస్త్రాలను అందించాలని తెలిపారు. ట్రెండును దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల కు నచ్చే విధంగా వస్త్ర వ్యాపారాన్ని కొనసాగించాలని జువెలరీ సైతం అందుపాటి లోకి తద్వారా వ్యాపార అభివృద్ధికి మరింత దోహదం జరుగుతుందని తెలిపారు. దుకాణ యజమాని షేక్ ఇబ్రహీం ను అభినందించిన అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు చేశారు. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్బీ రాథోడ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా లు శు భాకాంక్షలు తెలియజేశాడు. అనంతరం ముఖ్య అతిథులకు దుకాణ యజమాని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఏడవ వార్డు సభ్యుడు నజీర్ మౌలానా, ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, ఎన్ హెచ్ ఆర్ సి, నల్గొండ జిల్లా అధ్యక్షుడు బండి నరేష్, వర్స్ వెంకటేష్ , గార్లపాటి శీను, గిరి, అలిమ్ మోల్ సాబ్, షేక్ ఇబ్రహీం ,తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**ప్రారంభం చేసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామం లో ఐకెపి కేంద్రాల ను ఏ ఏర్పాటు చేసిందని, రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం చివ్వేంల మండలంలోని వల్లభాపురం, ఉండ్రుగొండ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు. రైతులకు ఈ కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రైతులు తమ వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి తీసుకురావాలని సూచించారు. 4ఈ కార్యక్రమంలో చివ్వేంల ఎమ్మార్వో చంద్రశేఖర్, చివ్వేంల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, మాజీ సర్పంచ్ మొగదాల లక్ష్మణ్ గౌడ్, ఉండ్రుగొండ గ్రామ సర్పంచ్ గుడిసె రామకృష్ణ, ఉప సర్పంచ్ పల్లేటి వీరమ్మ, గ్రామా శాఖ అధ్యక్షుడు మెడబోయిన నాగరాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజాద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, చింతమళ్ల రమేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, రావుల రాంబాబు, ఆలేటి మాణిక్యం, వెన్న మధుకర్ రెడ్డి, చెంచల నిఖిల్, నారాయణ ప్రవీణ్ రెడ్డి,నాగు నాయక్, మద్దెబోయిన శ్రీనివాస్, వాజిద్ మియా, ఐకేపీ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.ఛివ్వేంల మండలంలోని గుంపుల గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమమే మా నినాదం అని అన్నదాత అభ్యున్నతే మా విధానం అని చెమట చిందించే కర్షకుడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా భరోసానిస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నోజు నర్సింహా చారి, ఆత్మ చైర్మన్ కాసం లింగారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్ట రాజశేఖర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆవుల నాగయ్య, కిన్నెరా శ్రీను, పిట్ట సైదిరెడ్డి, తందర్పల్లి వీరయ్య, మండల కాంగ్రెస్ నాయకులు దుబ్బాక ప్రభాకర్ రెడ్డి, గుంజాలరు సర్పంచ్ బొల్లికొండ సైదులు, తిరుమలగిరి (జి ) సర్పంచ్ నాగయ్య, కెటి అన్నారం సర్పంచ్ కురెళ్ళి శరభచారి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజాద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, రావుల రాంబాబు, ఆలేటి మాణిక్యం, వెన్న మధుకర్ రెడ్డి, చెంచల నిఖిల్, నారాయణ ప్రవీణ్ రెడ్డి,నాగు నాయక్, మద్దెబోయిన శ్రీనివాస్, వాజిద్ మియా , కేంద్రం నిర్వాహకులు ఇందిర, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ల పై దారాలుగా నీరు స్పందించిన కౌన్సిలర్ చైర్ పర్సన్ చొరవతో సమస్యకు పరిష్కారం

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని 16వ వార్డులో పైప్ లైన్ లీకేజీ కారణంగా రోడ్లపై నీరు పోవడం తో వార్డు ప్రజలు 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ కు శు క్రవారం సమాచారం అందించారు. ఆయన వెంటనే స్పందించి వార్డును సందర్శించి అక్కడి నుండే మున్సిపల్ చైర్ పర్సన్ కు సమాచారం అందించడంతో చైర్పర్సన్ సైతం వార్డును సందర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకుంది. దీంతో సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి లీకేజీని అరికట్టాలని ఆదేశించింది. తక్షణ స్పందించిన కౌన్సిలర్ కు చైర్పర్సన్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజల సురేష్ అమృత్ లు ఉన్నారు.

## మునగాల ప్రాథమికఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.**

**గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 10**

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో,తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజులపాటు జరిగే కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగామండల ప్రాథమికఆరోగ్యకేంద్రంవారి ఆధ్వర్యంలో,అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ వైద్యశిబిరాన్ని గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు.ఈసందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ,ప్రజలు ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలనుఉపయోగించుకోవాలని ఉచితంగా బీపీ షుగర్ మరియు ఇతర వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు ఇలాంటి పరీక్షలు ఉపయోగపడతాయని,ఇప్పటికే తెలంగాణరాష్ట్రప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందించేందుకు.అవసరమైన సదుపాయాలను సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తుందని. ముఖ్యంగా గ్రామాల్లో పల్లెలలో ఉన్న పేద ప్రజలు ఏదైనా అనారోగ్యం వస్తే ప్రైవేట్ హాస్పిటల్ కు,వెళ్ళి.వేలరూపాయలు ఖర్చు చేస్తున్నారని.ఇకనుంచి ఎవరు కూడా.అలా ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యాన్ని ఉచితంగా పొందాలని.గతంతో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వవైద్యశాలలో అనుభవజ్ఞులైన డాక్టర్లు. అన్ని సదుపాయాలుఉన్నాయని. కావున ప్రతి ఒక్కరు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు.ఈసందర్భంగా 150 మందికి పైగా షుగర్ బిపి వివిధ పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అలాగే ఇంతకుముందు.బిపి షుగర్ ఉన్న పేషంట్లకు,అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో. వార్డ్ సభ్యులు పచ్చిపాల అశ్విని రేవూరి కళ్యాణి బాబు. కేసగాని కామేశ్వరి వెంకన్న. పంచాయతీ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు. మునగాల ప్రాథమికఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆకుపాముల ఏఎన్ఎం, లు,ఆశాకార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# మునగాల పోలీస్ వినూత్న ఆలోచన.

**మునగాల మండలకేంద్రంలో గేదెల కొమ్ములకు రేడియం స్టిక్కర్స్ .**

**వేసవిలో పశువుల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను నివారణకు వినూత్న ప్రయత్నం**

**సర్కిల్ ఇన్వెక్టర్ డి రామకృష్ణారెడ్డి**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 10**

మునగాల:పశువుల వల్ల సంభవించే రోడ్డు ప్రమాదాలు అరికట్టడాని వినూతనంగా కార్యక్రమం చేపట్టామని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. వేసవిలో పశువుల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు స్థానికులతో కలిసి మునగాల మండల కేంద్రంలో గేదల కొమ్ములకు రెడ్ రేడియం స్టికర్స్ అంటించడంజరిగినదిఅని తెలిపినారు. జాతీయ రహదారి 65 పై వేసవికాలంలో పశువుల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో కృషి చేస్తున్నామని తెలిపినారు. పశువుల వల్ల రాత్రిళ్ళు అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి పశువులు, ప్రయాణికులు మృత్యువాత పడుతున్నారని వీటి నివారణకోసం చర్యలు తీసుకోవాలా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల ప్రకారం ముందుకు వెళుతున్నాం అన్నారు. రైతులు వారి పశువులకు రేడియం స్టిక్కర్లు వేయించుకోవాలని రాత్రివేళ పశువులని వదలకూడదని తెలిపారు.అనంతరం స్థానికులతో మాట్లాడి రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించారు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాటకూడదని, తప్పుడు మార్గంలో వ్యవసాయ పనులకు వెళ్లే వాహనాలను నడపకూడదని సూచించారు.జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని రైతులు వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టకూడదని తెలిపారు. ఈకార్యక్రమంలో, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్,డి రామకృష్ణారెడ్డి,స్థానిక ఎస్సై బి





ప్రవీణ్ కుమార్, జాతీయ రహదారుల అధికారులు, స్థానిక అధికారులు, పెద్దలు, పౌరులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలను అరికట్టాలి.

**తరుగు పేరుతో రైతులకు తీవ్ర అన్యాయం...**

**వివిధ రాజకీయ పార్టీల రైతు సంఘాల నాయకులు**

**ఆర్డీవోకు వినతి పత్రం అందజేత..**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 10**

మునగాల:ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,వీటిని వెంటనే అరికట్టాలని కోదాడ నియోజకవర్గ వివిధ రాజకీయ పార్టీల, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ ను కలిసి వినతిపత్రం అందజేశారు.మిల్లర్లు 70 కిలోల బస్తాకు కిలో తరుగు పేరుతో, టన్నుకు 5 కిలోల చొప్పున నికర బరువులో తగ్గిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రైవేటు వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు బస్తాకు రెండున్నర కిలోల వరకు కోత విధిస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. హెచ్ఎంటీ, చింట్లు వంటి సన్న రకాలను మద్దతు ధర కంటే రూ. 200 నుండి 300 తక్కువకు కొనుగోలు చేస్తున్నారని, దీనిపై మిల్లర్లు,వ్యాపారులతో తక్షణమే సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.కొనుగోలుకేంద్రాల్లో అక్రమాలను నివారించి రైతులకు న్యాయం చేయాలన్నారు. స్పందించిన ఆర్డీఓ సోమవారం రోజున రైతులు, కమిషన్ ఏజెంట్లు, ధాన్యం వ్యాపారుస్తులతో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు.ఈసమావేశంలో నాయకులు బొల్లు ప్రసాద్, కనగాల నారాయణ, దొడ్డ వెంకటయ్య, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు,నరసింహారావు, రైతులు కమతం రాజేశ్వరరావు, వీరేపల్లి కృష్ణమూర్తి,బొమ్మకంటి వీరబాబు, బైరాబోయిన వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, కిరణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధించేలా కష్టపడి చదవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో జయ స్కూల్ కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను నేర్చుకోవాలని, ఆ దిశగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని విద్యార్థి దశ నుండే సరైన మార్గంలో ప్రయాణించాలన్నారు. జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు మన ఇతిహాసాలు, రామాయణం, మాహాభారతం లను విద్యార్థులకు నేర్పించాలని అన్నారు. నేడు ఉద్యోగాలు, వ్యాపారాలు, తీరిక లేని జీవితంలో తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించలేక పోతున్నారని అన్నారు. సెల్ ఫోన్ లకు పిల్లలు దూరం పాటించాలని తెలిపారు. ఈ




కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులు బాధ్యతగా పనిచేయాలి

**వార్డు సభ్యుల బాధ్యతలతోనే గ్రామ వికాసం.**

**ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ శిబిరం.**

**ఎంపీడీఓ ఇస్హాక్ హుస్సేన్.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 10**

మునగాల:?గ్రామాల్లో అభివృద్ధి పరుగులు తీయాలంటే వార్డు సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోదాడ ఎంపీడీఓ ఇస్హాక్ హుస్సేన్ అన్నారు. మండలపరిధిలోని ద్వారకుంట, నల్లబండగూడెం, అడ్లూరు, గుడిబండ, కాపుగల్లు, గణపవరం, తొగర్రాయి గ్రామాల వార్డు మెంబర్లకు అల్వాలపురం రైతు వేదికలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నూతన పంచాయతీరాజ్ చట్టంపై ప్రతి ప్రతినిధికి తప్పనిసరిగా అవగాహన ఉండాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణ, నిధుల వినియోగం, పారిశుధ్యం మరియు మౌలిక వసతుల కల్పనలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో పంచాయతీ అధికారులు వార్డు సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో డివిల్ పి ఓ పార్థసారథి, ఎం.పీ.ఓ. రాంబాబు, కోలా వెంకటనారాయణ, పొనుగోటి అక్షయ తేజ, రణబోతు మల్లారెడ్డి,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదే..

**చేనేత కార్మికుల రుణమాఫీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 10 :**



ఆధునిక నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నల దేనని,పేదరికంలో ఉండి చేనేత వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్న నేతన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం గట్టుపల్ మండల కేంద్రంలో చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మా ఊరిలో చేనేత కుటుంబాలతో కలిసిమెలిసి జీవించడంతో నా చిన్ననాటి నుండి చేనేత కార్మికుల సమస్యలపై అవగాహన ఉందన్నారు. టెక్నాలజీ పెరిగి మరమగ్గాలు వచ్చిన తర్వాత నేతన్నలకు కష్టాలు పెరిగాయన్నారు. బట్టలు నేస్తున్న నేతన్నల జీవితాలు అంతంత మాత్రంగా ఉంటే... వాటిని అమ్ముకొని సొమ్ము చేసుకున్న వారి జీవితాలు చాలా బాగున్నాయి అన్నారు. చేనేత సమస్యలపై అధ్యయనం చేసి ఒక నివేదిక తయారు చేసుకొని సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్తానని, ప్రజా ప్రభుత్వం నేతన్నలను ఆదుకుంటుందని,సమస్యలు పరిష్కారం అయ్యేవరకు మీ వెంటే ఉంటానని నేతన్నలకు భరోసా ఇచ్చారు. నేతన్నలకు భీమా చెక్కుల పంపిణీ నేతన్నల బీమా పథకం కింద ఏడుగురు వ్యక్తులకు రూ.35 లక్షల విలువ చేసే చక్కులు, చేనేత రుణమాఫీ పథకం కింద 141 మంది నేతన్నలకు 1 కోటి 10 లక్షల 75 వేల రూపాయల చెక్కులను పంపిణి చేశారు. గట్టుప్పల మండల ఏర్పాటు నా రాజీనామా పుణ్యమే అని మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.



అంతకు ముందు గట్టుప్పల మండల పరిధిలోని కమ్మగూడెం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన?గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత తెరట్ పల్లి గ్రామంలో నిరుపేద మహిళ ఆకుల పద్మ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంతోనే నెరవేరిందని, నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జౌళిశాఖ ఏడి ద్వారక్, చండూరు మున్సిపల్ చైర్మన్ డా"కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ బూతరాజు దశరథ,గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచ్ నామని జగన్నాథం, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో వసంత లక్ష్మి,ఎడిఓ గోపాల్, తెరట్టుపల్లి సర్పంచ్ సింగం వెంకటేశం,రావుల రమేష్, దోర్నాల భరద్వాజ్ నేత,గజం సత్యం, చనమల వెంకటరమణారెడ్డి,విరమల్ల శ్రీశైలం, కంచుకట్ల సంపత్,బిమనపల్లి రామయ్య,?,చందా వెంకటేశం, మెరుగు సాలమ్మ, మెరుగు శ్రీను, ?గిరి శంకర్, ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య,దోర్నాల ఆంజయ్య, పెదగని నరేందర్, మొద్దు గణేష్ చేరుపల్లి ఆంజనేయులు,బిమాగాని మల్లేశం,కర్నాటి శ్రీనివాస్, వార్డు సభ్యులు చేనేత కార్మికులు, మహిళా సంఘం మహిళలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పోషణ పక్వాడ కార్యక్రమం

**నీలగిరి వార్త, సూర్యాపేట**

పోషణ పక్వాడ కార్యక్రమం లో 09-04-2026 నుండి తేది 23-04-2026 వరకు జరుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు 15 వ వార్డు నందు విద్యార్థి బంధువు స్కూల్ ఏరియా లో గల అంగన్వాడీ కేంద్రం నందు సమావేశం నిర్వహించారు. వార్డుకు చెందిన అమ్మమ్మ నానమ్మలతో పోషణ గురించి కథల రూపంలో చెప్పించారు.
కుటుంబంలో పెద్ద వాళ్లు వుంటె, వారు చిన్న పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తారని, పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలను నేర్పిస్తారని అన్నారు. ఈ సమావేశంలో సూర్యపేట అర్బన్ సి.డి.పి.ఓ సుబ్బలక్ష్మి, సూపర్ వైజర్ శ్రీదేవి , వార్డ్ కౌన్సిలర్ పిల్లల భవాని రమేశ్ నాయుడులు పాల్గొని తల్లులకు పోషణ లోప నివారణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను చక్కగా వివరించినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పందిరి జ్యోతి,అంగన్వాడి ఆయా భాగ్యలక్ష్మి గర్భిణీలు,బాలింతలు అమ్మమ్మలు మరియు నానమ్మలు పాల్గొన్నారు.



## యాదవ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ

# ఆలయం లో ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం, గ్రామం కాచారం ( కైలాస పురం) లోని శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ బసవ లింగేశ్వర స్వామి ఆలయం లో శుక్రవారం యాదవ సంఘం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అనంతరం ఆలయ వ్యవస్థాపకులు అంజయ్య స్వామి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బత్తుల ఎలేందర్ సునీత యాదవ్ సింగారం 2 వ వార్డ్ సభ్యులు వల్లాల అనిత ఎలేందర్,4 వ వార్డ్ సభ్యులు రేణుక చంద్రమౌళి ఆత్మకూరు,వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్ళు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

# నిన్న ఫంక్షన్ హాల్... నేడు సంక్షేమ సంఘం?

### ఫరీద్‌పేట్‌లో రెడ్డి ఫంక్షన్ హాల్ పేరు మార్పుపై అనుమానాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. నిన్నటి వరకు "రెడ్డి ఫంక్షన్ హాల్" గా ఉన్న భవనం, అకస్మాత్తుగా "రెడ్డి సంక్షేమ సంఘం" గా పేరు మార్పు చేయడం చర్చనీయాంశమైంది.ఈ భవనంలో గతంలో అనేక వివాహాలు నిర్వహించబడగా, గ్రామ పచాయతీ జారీ చేసిన వివాహ ధృవపత్రాల్లో కూడా "రెడ్డి ఫంక్షన్ హాల్" గా నమోదు కావడం గమనార్హం.ఇదిలా ఉండగా, ఈ భవననికి ఎటువంటి అనుమతులు లేకున్న ప్రజా నిధులు వినియోగించబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే, వ్యవసాయ భూమిపై నాలా అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టినట్లు సమాచారం. అదే భూమికి ఇంకా రైతు బంధు పొందుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో, పేరు మార్పు వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అధికారుల విచారణలో ఉన్నట్లు సమాచారం.




# పదవీ విరమణ ఉద్యోగులు, విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, శుక్రవారం జిల్లాలో రెండు వేర్వేరు ప్రాంతాలలో సైబర్ అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడినవి. కామారెడ్డి పట్టణంలోని పదవీ విరమణ చేసిన ఉద్యోగుల భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ భద్రతపై సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించబడింది.

అదే విధంగా, బిక్నూర్ మండలం ఎస్వి గార్డెన్‌లో ఎస్సెస్సీ విద్యార్థుల కోసం ప్రత్యేక సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రెండు కార్యక్రమాలలోనూ ప్రస్తుతం వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింకులు నమ్మవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం, ఓటిపిలు, పాస్‌వర్డులు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, తెలియని యాప్స్ డౌన్‌లోడ్ చేయవద్దని, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు.ఏవైనా సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా ష్ట్రజూం://షఎవతీ-షతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా వెంటనే ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. కామారెడ్డి కార్యక్రమంలో టౌన్ ఎస్సై బాలరెడ్డి గారు, ఱ4జ ఎస్సై నరేష్ గారు, పోలీస్ కానిస్టేబుల్ ప్రవీణ్ పాల్గొనగా, బిక్నూర్ కార్యక్రమంలో ఎస్ఐ డి. ఆంజనేయులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.జిల్లా ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు మరియు వృద్ధులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి సురక్షితంగా జీవించాలనే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీస్ శాఖ తెలిపింది.

# ఓటమి తర్వాత కూడా ఆగని ప్రజాసేవ..!!

పదవుల కోసం కాదు, ప్రజల సేవ కోసమే ఆయన జీవితం.

ఓటమిని ఒక పాఠంగా తీసుకుని మరింత బలంగా ప్రజాసేవలో సాగుతున్నారని ఆయన అనుచరుల మాట.

ఆయనే ఈదునూరి హరి ప్రసాద్





**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ప్రజలతో ఉన్న అనుబంధాన్ని మాత్రం కోల్పోలేదు ఈదునూరి హరిప్రసాద్. 28వ డివిజన్ కార్పొరేటర్‌గా ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలైనప్పటికీ, ఆయన ప్రజాసేవను మాత్రం ఆపలేదని స్థానికులు చెబుతున్నారు.రామగుండం కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న హరిప్రసాద్, "నా జీవితం ప్రజల సేవకే అంకితం" అని స్పష్టం చేస్తున్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల క్షేమం, భవిష్యత్తు కోసం రాజకీయాల్లో ఉన్నానని ఆయన పేర్కొంటున్నారు.ఓటమి తరువాత కూడా తన పరిధిలోని కాలనీలు, డివిజన్లలో తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్తూ చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు."నేను నాయకుడిని కాదు... ప్రజల సేవకుడిని మాత్రమే" అని హరిప్రసాద్ చెబుతూ, పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉంటానని స్పష్టం చేస్తున్నారు. ఓటమిని ఒక పాఠంగా తీసుకుని మరింత బలంగా ప్రజాసేవలో ముందుకు సాగుతున్నారని ఆయన అనుచరులు అంటున్నారు.రాజకీయాల్లో గెలుపు--ఓటములు సహజమే అయినప్పటికీ, ఓటమి తరువాత కూడా సేవా కార్యక్రమాలు కొనసాగించడం అరుదైన విషయమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# పేదల సంక్షేమంలో ఎలాంటి రాజీ లేదు.

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఆర్థిక పరిస్థితులు క్లిష్టమైన సంక్షేమ పథకాలు అమలు

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

వైద్యం, విద్యలో పేదలకు ప్రభుత్వ పూర్తి భరోసా



27 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, (132) మందికి మొత్తం 45 లక్షల 66 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ఆర్థిక పరిస్థితులు క్లిష్టమైన పేదల సంక్షేమంలో ఎలాంటి రాజీ లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ముందుగా నేలకొండపల్లిలో 34 లక్షలతో చేపట్టిన సింగారెడ్డిపాలెం టి.జి.ఎస్.డబ్ల్యు. ఆర్.ఎస్. బాలికల జూనియర్ కళాశాల భవన మరమ్మతు, మౌలిక వసతి పనులకు, నాచేపల్లి గ్రామం ఎస్సీకాలనీలో 23 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నేలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను, (132) మందికి మొత్తం 45 లక్షల 66 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనెలతో ఉన్న ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యం, ఆరోగ్యానికి పెద్దపీట వేయడమే కాకుండా పేదలకు అండగా ఉండేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ల సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కులు పంపిణి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల సంక్షేమం కోసం ఎటువంటి రాజీ లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నెలాఖరు లేదా మే మొదటి వారంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని మంత్రి తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు. గత 10 సంవత్సరాలలో ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తూ నిరుపేదలకు ఇండ్లు అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యానికి ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని మంత్రి తెలిపారు.నాచేపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో 23 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, ప్రజల ఆశీస్సులతో వచ్చిన ప్రభుత్వం గత 2 సంవత్సరాలు 3 నెలల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. నాచేపల్లి గ్రామంలో 2 కోట్ల 69 లక్షలతో సంక్షేమ పనులు చేపట్టామని చెప్పారు. రైతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా రైతు భరోసా అమలు, 25 లక్షల మందికి 2 లక్షలవరకు రుణమాఫీ చేశామని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్న బియ్యంకు బోనస్ ఇచ్చినట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ, సర్పంచ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ప్రజా సమస్యల పై క్షేత్ర స్థాయికో ఉద్యమాలు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు..

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ప్రజా సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు పేర్కొన్నారు మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లా వ్యాప్తంగా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యచరణను రూపొందించినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కు జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశాదు. రైతులకు ఇబ్బందులు –లేకుండా ప్రతీ గ్రామంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వేసవి లో త్రాగునీటి ఎద్దడి రాకుండా గ్రామాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరాడు. గ్యాస్ వినియోగదారుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. గ్యాస్టబ్లాక్ దందా ను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు పసుమర్తి శ్రీనివాస్, కోశాధికారి కనకపూడి రవి తదితరులు పాల్గొన్నారు.



# పలువురు ను పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలం లో శుక్రవారం పర్యటించారు. మండలం లోని కోనాయిగూడెం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకురాలు పాకనాటి సంగీత ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సిలివేరు సీతారావమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేలకొండపల్లి, గువ్వలగూడెం, నాచేపల్లి, కట్టుకాచారం తదితర గ్రామాలలో పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, పెంటమళ్ల పుల్లమ్మ, తిగుళ్ల భవాని, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్.మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజీని, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, పెంటమళ్ల పుల్లమ్మ, తిగుళ్ల భవాని, పాకనాటి కన్నారెడ్డి.. చెరుకుపల్లి రాజేష్, వడ్లమూడి నర్సయ్య. కొమ్మినేని విజయ్బాబు, కుమ్మరి నాగమణి, ఆనం వెంకటరెడ్డి, చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, పుల్లోజి ప్రభుదాసు, మందడి నాగశ్రీను తదితరులు పాల్గొన్నారు.



# అనుపురం అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గ్రామంలో ప్రజాపాలన- ప్రగతిప్రణాళిక ల భాగంగా 99 రోజుల కార్యక్రమం లో భాగంగా అనుపురం 2 వ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు పాల్గొని పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఇచ్చట అంగన్వాడి టీచర్ విమల ఏఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు తల్లులు ఆశ వర్కర్ రాజమణి పిల్లలు లావణ్య దివ్య నారాయణ రెడ్డి గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ నర్సింగ్ కళాశాల లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, బాన్సువాడ నందు రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ ఆన్నీ ప్రణుతి అద్వర్యం లో జరగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ లు కె. ఉదయ్ కుమార్, కె. మధుకర్ గారు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా కె. ఉదయ్ మాట్లాడుతూ.. నిర్లక్ష్యం కారణంగా, అవగాహన లేమి వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. 18 సం॥ల లోపు వాహనాలు నడుపవద్దని, ట్రిపుల్ రైడింగ్ లాంటివి మానుకోవాలని హెచ్చరించారు. ఇంట్లో కుటుంబ సభ్యులతో చర్చించి రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంచి రహదారి భద్రత లో భాగస్వాములు కావాలని కోరారు. ఏ ఎం వి ఐ మధుకర్ మాట్లాడుతు గుడ్ సమారిటన్ చట్టం గురించి వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. మాదక ద్రవ్యాలు ఎక్కడైనా వాడినట్లు తెలిసిన వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆన్నీ ప్రణూతి కూడా పిల్లలను అధికారులు చెప్పినటువంటి సూచనలను పాటించి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

## నేరాల నివారణకు ముందస్తు నిఘా అవసరం

## నైట్ పెట్రోలింగ్ ముమ్మరం.. అప్రమత్తతే నేరాల నివారణకు ఆయుధం

## ప్రజల విశ్వాసమే లక్ష్యంగా పనిచేయాలి

## పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ దిశానిర్దేశం

## జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర శుక్రవారం నాడు బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది హాజరు (రోల్ కాల్), వారి క్రమశిక్షణ మరియు సమయపాలనను స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తాను చెబుతున్న సూచనలు సిబ్బందికి ఏ మేరకు అర్థమయ్యాయో కూడా స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు మరియు ఫిర్యాదుదారుల పట్ల మానవీయ కోణంలో గౌరవంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాలని ఎస్పీ కోరారు. ప్రజల ఫిర్యాదుల పట్ల వేగంగా స్పందించి పరిష్కార దిశగా పనిచేయాలని స్పష్టం చేశారు. చివరగా, జిల్లాలో ఇటీవల జరుగుతున్న ఆస్తి సంబంధిత నేరాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, రాత్రి సమయాల్లో నిరంతర పెట్రోలింగ్, గస్తీ పెంచాలని, అనుమానితులపై నిశిత నిఘా ఉంచాలని బాన్సువాడ ఎస్.హెచ్.ఓ ని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడరాదని, ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి విఠల్ రెడ్డి, ఎస్.హెచ్.ఓ శ్రీధర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యోగా తరగతి నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న లి"ప్రజా ప్రణాళిక -- ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ"లిలో భాగంగా, హోమియోపతి ఒ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డి జిల్లా యోగ కేంద్రంలో యోగా తరగతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (ఐవీడఋ) అధ్యక్షత వహించగా, ఆర్డిఓ ౯. ఎ. గిరి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా స్థాయి అధికారులు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రగతి పాలన అనేది కేవలం మౌలిక సదుపాయాల అభివృద్ధి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యాభివృద్ధి కూడా. ఆయుష్ వైద్యం, యోగా మన సంస్కృతిలో అంతర్భాగం. వీటిని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత ఆరోగ్య శాఖపై ఉంది" అని పేర్కొన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వైద్య విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యోగా, ఆయుర్వేదం, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య పద్ధతులు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవనశైలిని మెరుగుపరుస్తాయని,ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు.

ప్రజలందరూ యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో డి ఎం ఒ హెచ్ ఓ మాట్లాడుతూ, ఆయుష్ వైద్య విధానాల్లో హోమియోపతి, ఆయుర్వేదం, యునాని వైద్యాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా జీవనశైలి వ్యాధులు (చీజణం) నివారణలో యోగా, ప్రాణాయామం కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం ఆయుష్ విభాగం యోగా ఇన్స్ట్రక్టర్ ఆధ్వర్యంలో 45 నిమిషాలపాటు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో సూక్ష్మ వ్యాయామాలు, తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం వంటి యోగా ఆసనాలు, అనులోమ-విలోమ, భ్రామరీ ప్రాణాయామాలు మరియు ధ్యానం చేయించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలపాటు యోగా చేయాలని, తమ పరిధిలో ప్రజలకు యోగా ప్రాముఖ్యతను తెలియజేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.









మన ఇసుక వాహన విధానంపై తహసీల్దార్లు, మైనింగ్, వివిధ శాఖల అధికారులతో

# సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఇసుక తరలింపులో పారదర్శకత కోసం అమలు చేస్తున్న మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానాన్ని గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణాదారులు వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్, ఇసుక బుకింగ్స్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మైనింగ్ అధికారి, తహసీల్దార్లు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్ ఎన్ని బుకింగ్స్ వచ్చాయి అనే అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం వెబ్సైట్, అప్లికేషన్ లో ఇందిరమ్మ ఇండ్లు, సొంత గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణాదారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఇసుక రీచ్ ఆఫీసర్ తమ ఆన్లైన్ లాగిన్లోకి వచ్చిన ఇసుక బుకింగ్స్ ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని, ఇసుక తరలించేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ పనుల కోసం ఆయా నిర్మాణదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేలా ఇంజనీర్లు సూచనలు



చేయాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనికి ఇసుక కోసం ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారుసమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ అర్బన్ మండలం లో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**క్రీడా మైదానాన్ని పరిశీలించిన బీ ఆర్ ఎస్ నాయకులు**

**గెలిచిన జట్టుకు 2 లక్షల నగదు బహుమతి**

క్రీడల ద్వారా యువతలో నైపుణ్యాన్ని వెలికితీయాలనే సంకల్పంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం ఇస్లాం నగర్లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నమెంట్ను ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి అన్నారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు ఈ క్రీడా పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మ్యాకల రవి మాట్లాడుతూ.., క్రీడాకారుల సౌకర్యార్థం క్రికెట్ గ్రౌండ్ను చదును చేసి అన్ని హంగులతో సిద్ధం చేసినట్లు తెలిపారు. కేవలం రాజకీయాలే కాకుండా, క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ఎంపీటీసీ పరిధి నుంచి ఒక టీమ్ను ఎంపిక చేసి ఈ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నా మన్నారు మండల స్థాయిలో విజేతగా నిలిచిన జట్టుకు 50,000 రూపాయల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు 25,000 రూపాయల నగదు బహుమతి అందజేయనున్నారు. మండల స్థాయిలో గెలిచిన జట్లు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటాయని, అక్కడ విజేతగా నిలిచిన టీమ్కు 2 లక్షల రూపాయలు, రన్నరప్ టీమ్కు 1 లక్ష రూపాయల భారీ బహుమతులను కేటీఆర్ అలాగే లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా







అందజేస్తామని వివరించారు. ఈ పోటీల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ వంటి ఇతర ప్రత్యేక బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు. రేపటి నుండి ప్రారంభం కానున్న ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆర్ సి రావు, సర్పంచ్ లు ఊరడి రాజిరెడ్డి, రెడ్డవేణి పరశురాములు, గొట్ల కుమార్, నాయకులు రంగు రాములు , వాసాల శ్రీనివాస్, కొండపల్లి వేంకట రమణారావు, బండారి శ్రీనివాస్, సందీప్ తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడ లో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ను విజయవంతం చేయండి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**వేములవాడ బీఆర్ఎస్ నాయకుల పిలుపు**

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ ప్రతిభను చాటుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ఆకాంక్షించారు. వేములవాడ పట్టణంలో నియోజకవర్గ ఇంచార్జి చెల్మడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లను నాయకులు పరిశీలించారు. రెండో బైపాస్ రోడ్డులోని క్రీడా ప్రాంగణాన్ని సందర్శించిన వారు పోటీల నిర్వహణపై చర్చించారు. ఈ టోర్నమెంట్లో విజేతలకు ప్రథమ బహుమతిగా 50,000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 25,000 రూపాయలతో పాటు షీల్డ్లు అందజేయనున్నారు. పట్టణంలోని 28 వార్డులను కలిపి మొత్తం 14 జట్లుగా విభజించి డ్రాల పద్ధతిలో పోటీలు నిర్వహిస్తామని, సీనియర్ క్రీడాకారుడు పెద్ది రాజు ఈ పోటీలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు తిరుపతి రెడ్డి, రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## మరోసారి మానవత్వం చాటుకున్న డాక్టర్ చల్లా

## -బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**నీలగిరి వార్త**


రావులపాలెం మండలం కేతరాజుపల్లి గ్రామానికి చెందిన పమ్మి శ్రీనివాసరావు, వరలక్ష్మి దంపతుల కుమారుడు కిషోర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి రాజమండ్రి సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ పేద కుటుంబం పరిస్థితి తెలుసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్య క్షులు,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు పేషెంట్ వైద్యఖర్చుల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని ఆల మూరులోని చల్లా స్వగృ హంలో శుక్రవారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ అంబటి సుబ్బలక్ష్మి ద్వారా పేషెంట్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ మేరకు ఆర్థిక సాయం అందజేసిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ను పలువురు అభినందించారు. ఈ కార్య క్రమంలో రోటె ప్రసాద్, పమ్మి రామకృష్ణ, అంబటి శ్రీనివాస రావు,పమ్మి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తాండ్రియాల అంగన్వాడీ కేంద్రంలో 8వ పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**ఐసిడిఎస్ సుప్రవైజార్ స్రవంతి ఆధ్వర్యంలో**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం లోని తండ్రియాల గ్రామంలో 8వ పోషణ పక్వాడ్ లో బాగంగా అంగన్వాడీ కేంద్రం లో పోషణ కార్యక్రమానికి ఐసిడిఎస్ సుప్రవైజార్ స్రవంతి హాజరై పిల్లల పెంపకంలో నానమ్మ అమ్మమ్మ తాతయ్య ల పాత్ర కీలకమని కథలు చెప్పడం ఆటలు ఆడడం ఆటలు పాడి వినిపించడం వల్ల పిల్లలు మంచి సత్రృవర్తన తో పెరిగి మంచి సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని చెప్పారు. అంగన్వాడి కేంద్రానికి నానమ్మ లను ఆహ్వానించి పిల్లలకు కథలు చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మి వనిత రమ, ప్రైమరీ స్కూల్ టీచర్లు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.






# వట్టేంలా అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**ముఖ్య అతిథిగా సర్పంచ్ రంగు వెంకటేష్**

**చిన్నారులకు అక్షర అభ్యాసం కార్యక్రమం**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని వట్టేంలా గ్రామంలో ప్రజాపాలన- ప్రగతిప్రణాళిక ల భాగంగా 99 రోజుల కార్యక్రమం లో భాగంగా వట్టేంలా2 వ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు వట్టేంల సర్పంచ్ రంగు వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించినారుప్రభుత్వం పోషణ ఆహారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలకు సంబంధించిన పౌష్టికాహారాలను సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు ఇందులో భాగంగా 3 సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షర అభ్యాసం నిర్వహించారు ఇచ్చట అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి మరియు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ మోహన్ ఏఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు తల్లులు ఆశాలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు





## వేములవాడ రాజన్న క్షేత్రంలో సినీ నటుడు సాయి ధరమ్ తేజ్ ప్రత్యేక పూజలు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రంలో సినీ సందడి నెలకొంది. ప్రముఖ టాలీవుడ్ హీరో సాయి ధరమ్ తేజ్ శుక్రవారం ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. భీమేశ్వరాలయ గర్భాలయంలో స్వామి వారికి జరిగిన ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో సాయి ధరమ్ తేజ్ పాల్గొన్నారు. అనంతరం అర్చకులు ఆయనకు వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికి, ఆలయ మర్యాదల ప్రకారం శాలువాతో ఘనంగా సత్కరించారు. స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని, తీర్థాన్ని అందజేశారు. మెగా హీరో రాక విషయం తెలుసుకున్న అభిమానులు, భక్తులు ఆలయ పరిసరాలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. తనను చూడటానికి వచ్చిన వారందరికీ సాయి ధరమ్ తేజ్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. క్షేత్ర దర్శనం తనకెంతో ప్రశాంతతను ఇచ్చిందని, స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ ఆలయ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.









## అట్ట హాసంగా శ్రీ భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**తాండూరు, ఏప్రిల్ 10 నీలగిరి వార్త**

: అట్ట హాసంగా శ్రీ భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు మేడి మహేష్ కుమార్ , దేవాలయ ఈవో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, పల్లకి సేవలు కొనసాగుతున్నాయి. భక్తుల సందడి రోజు రోజుకి పెరుగుతోంది. భద్రేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. రాత్రి 11 గంటల తర్వాత ప్రారంభమైన ఈ పల్లకి సేవ అర్ధరాత్రి దాటే వరకు భక్తిరసంతో కొనసాగింది.ఒగ్గు కళాకారుల విన్యాసాలు, పురంతాయాల ఆటపాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కొందరు పెద్దలు,నేతలు భక్తులకు టీ, మంచినీళ్లు అందిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## 12 న మేడ్చల్ జిల్లా (పడమట శాఖ) భట్రాజు సంఘం ఎన్నికలు..

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**



మేడ్చల్ జిల్లా పడమట శాఖ భట్రాజు సంక్షేమ సంఘం ఎన్నికలు 12 న ఆదివారం సూరారంలోని కృషి హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు,ప్రధాన కార్యదర్శి లోలుబట్టు కృష్ణంరాజు శుక్రవారం నాడు ఒక ప్రకటనలు తెలిపారు.ఉదయం 10 గంటలకు ఎన్నికల ప్రక్రియ మొదలై సాయంత్రం 4గంటలవరకుకొన సాగుతుందని తెలిపారు. జిల్లాలోని త్బుల్లాపూర్,కూకట్పల్లి,బాచుపల్లి,బాలానగర్,దుండిగల్ మండలాలకు చెందిన బంధువులు హాజరై ఎన్నికల అనుకూలంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా వివాహ వేడుక - వధూవరులను ఆశీర్వదించిన వికారాబాద్ జిల్లా రిపోర్టర్లు

### ప్రజాజ్యోతి రిపోర్టర్ సుందర్ రాజ్ కుమారుని పెళ్లి సందర్భంగా జర్నలిస్టుల సమక్షంలో సందడి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

వికారాబాద్ జిల్లాలోని దుర్గం చెరువు గ్రామానికి చెందిన ప్రజాజ్యోతి రిపోర్టర్ సుందర్ రాజ్ కుమారుని వివాహ వేడుక శుక్రవారం అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాలతో జరిగింది. ఈ శుభకార్యానికి వికారాబాద్ జిల్లా పరిధిలోని పలువురు ప్రముఖ రిపోర్టర్లు, జర్నలిస్టులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.సాంప్రదాయ పద్ధతుల్లో జరిగిన ఈ వివాహ వేడుకలో వధూవరులు ఆకర్షణీయంగా అలంకరించబడి అందరి మనసును దోచుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదిక, పూలతో చేసిన అందమైన డెకరేషన్, దీపాల కాంతులతో కార్యక్రమం మరింత ఆకర్షణీయంగా నిలిచింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రిపోర్టర్లు మాట్లాడుతూ, సుందర్ రాజ్ సేవలను కొనియాడుతూ, ఆయన కుటుంబానికి ఈ శుభసందర్భం మరింత ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. కొత్త దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ ఆశీర్వదించారు.వివాహ వేడుకలో భాగంగా అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయడం జరిగింది. రుచికరమైన వంటకాలతో అతిథులను సత్కరించగా, అందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వధూవరులకు పూలమాలలు, బహుమతులు అందజేసి తమ అభిమానాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమం. సీనియర్ రిపోర్టర్లు చుక్కయ్య, వెంకటరమణ, డి ఆనంద్, టి.ఆనంద్, శ్రీకాంత్, నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి డి. మహేందర్ , స్నేహిత ఎక్స్ప్రెస్ రిపోర్టర్ , గుజ్జరి మహేందర్, అత్వెల్లి మహేందర్, ప్రభాకర్, పాండు, ఇనఇత్ అలీ,గ్రామంలో ఒక వేడుకలా మారి, అందరి హృదయాలలో సంతోషాన్ని నింపింది. కొత్త దంపతులకు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకను విజయవంతం చేశారు.



## అంగన్వాడి కేంద్రం నందు పోషణ పక్వాడ్ లో భాగంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన

**చింతలపూడి, ఏప్రిల్ 10,నీలగిరి వార్త**

పోషణ పక్వాడ్ లో భాగంగా శుక్రవారం సుప్రీంపేట 3 అంగన్వాడీ కేద్రం నందు నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా గర్భిణీ, బాలింతలు పిల్లల తల్లులకు అవగాహన కల్పించటం జరిగింది. వారు తీసుకునే ఆహారం ఎలాంటి ఆహారం తీసుకోవాలి ఎలాంటి జాగ్ర త్తలు తీసుకోవాలి అనే విషయాలు అలాగే బాలింతలు పిల్లలకు పాలు ఇచ్చే సమయం లో ఏ విధంగా ఇవ్వాలి అనే విషయాలు గురించి తగు జాగ్ర త్తలు, సలహాలు చచనలు ఇవ్వటం జరిగింది.ఈ కార్య క్రమమును ఉద్దేశించి ఐసి డిఎస్ సూపర్ వైజర్ పి. లీల కుమారి మాట్లాడారు ఏఎన్ఎం లు అంగన్వాడీ టీచర్స్ లు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లో శేరిలింగంపలి జెడ్.సి హేమంత్ బోర్ఖడే సమీక్ష..

### అభివృద్ధి పనుల వేగవంతానికి ఆదేశాలు..

**సైబరాబాద్ నీలగిరి వార్త ..**

సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ ఈరోజు అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు.ముఖ్యమైన నిర్ణయాలుఇంజనీరింగ్ విభాగం: 50 శాతానికి పైగా పూర్తయిన పనులను 99 రోజుల ప్రణాళికలోగా పూర్తి చేయాలి. రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకోసారి నివేదిక ఇవ్వాలి. ఏప్రిల్ 15 లోగా పూడికతీత పనులు పూర్తి కావాలి.పార్కులు, క్రీడలు: అమీన్‌పూర్ పార్కు పనుల ఆవశ్యకతను తనిఖీ చేయాలి. ఏప్రిల్ నెలాఖరులోగా క్రీడల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి. కొత్త స్టేడియాల కోసం ఖాళీ స్థలాలను గుర్తించి సోమవారంలోగా వివరాలు ఇవ్వాలి.టౌన్ ప్లానింగ్: పటాన్‌చెరు పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. ఖాజాగూడలోని ఎం.జె.ఆర్ బిల్డింగ్ సెల్లార్ స్ట్రక్చరల్ అనాలిసిస్ కోసం జె ఎన్ టి యు అధికారులకు లేఖ రాయాలని ఆదేశించారు.జంక్షన్ల అభివృద్ధి: ఫుట్‌పాత్‌లు, మీడియన్ పెయింటింగ్ పనులకు సంబంధించి సర్కిల్ వారీగా ప్రతిపాదనలను సోమవారంలోగా సిద్ధం చేయాలి.ట్రాఫిక్ , నీటి నిల్వ సమస్యలు: ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన 18 నీటి నిల్వ పాయింట్ల వద్ద శాశ్వత పరిష్కారాలు చూపాలి. సాధ్యం కాని చోట తాత్కాలిక చర్యలు చేపట్టాలి.ఫిర్యాదుల పరిష్కారం (గ్రివెన్సెస్): ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వారానికోసారి



సమీక్షించనున్నారు.అభివృద్ధి పనుల్లో జాప్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని హేమంత్ బోర్ఖడే ఐఏఎస్అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఉప కమిషనర్ ఎస్ఈ విభాగాల అధికారులు హాజరయ్యారు.

# హైస్కూల్ జాగాను కబ్జాదారుల చెర నుండి ప్రభుత్వమే రక్షించాలి .

**పిఎస్ లో స్వయంగా ఫిర్యాదు చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు..**

సుప్రీం కోర్టు తీర్పును ధిక్కరిస్తూ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ను గులగొట్టడం విద్దూరంగా ఉంది టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్

**పటాన్ చెరు నీలగిరి వార్త..**

శుక్రవారం రోజు పటాన్ చెరువులోజడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా 1995 బ్యాచ్ పూర్వవిద్యార్థి బైండ్ల కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్‌చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆస్తులను, భవనాలను అర్ధరాత్రి వేళ దొంగచాటుగా కూల్చివేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి. సర్వే నంబర్ 428లోని ఈ పాఠశాల స్థలంపై హక్కు లేదని దేశ అత్యున్నత న్యాయస్థానం వరకు తీర్పులు ఇచ్చినప్పటికీ, భూబకాసురులు భౌతిక దాడులకు దిగడం చట్టాన్ని ధిక్కరించడమే.

**న్యాయస్థానాల తుది తీర్పులు:**

హైకోర్టు (1990) సి ఆర్ పి నంబర్ 3432/1988 ద్వారా వాదులకు హక్కు లేదని స్పష్టం చేసింది.జిల్లా కోర్టు (1994 , 2005): ఇది ప్రభుత్వ భూమి అని, సాగులో లేని వారికి హక్కు లేదని తీర్పునిచ్చింది.సుప్రీం కోర్టు (06-02-2014): ఎస్ ఎల్ పి. 4906/2014 ద్వారా అత్యున్నత న్యాయస్థానం వాదుల పిటిషన్‌ను కొట్టివేసి ఈ వివాదానికి శాశ్వత ముగింపు పలికిందిఈ పాఠశాలలో చదువుకుని ఎంతోమంది ప్రజా ప్రతినిధులుగా సర్పంచిగా కార్పోరేటర్లుగా ఎమ్మెల్యేలుగా తీర్చిదిద్దిన విద్యాలయం మన జడ్పీహెచ్‌ఎస్ నేడు ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు, స్థానిక పౌర సంఘాలు, విద్యాభిమానులు అందరూ ఏకమై మన పాఠశాల ఆస్తిని కాపాడుకోవాల్సిన సమయం వచ్చింది. ఇది కేవలం ఒక భవనం కూల్చివేత కాదు,




మన ఊరి పిల్లల భవిష్యత్తుపై జరుగుతున్న దాడి. మన ఊరి ఆస్తిని, విద్యాలయాలను కాపాడుకోవడానికి పటాన్‌చెరు పౌరులందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.
సుప్రీం కోర్టు తీర్పును బేఖాతరు చేసి, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని గుర్తించి, వెంటనే అరెస్ట్ చేయాలి. కూల్చివేసిన ప్రహరీ గోడను ప్రభుత్వమే దురాక్రమణకు పాల్పడిన వారిచే యుద్ధప్రతిపాదికన తిరిగి నిర్మింప చేయాలి. పాఠశాలకు స్థలానికి పూర్తి రక్షణ కల్పించాలి. ప్రభుత్వ విద్యా సంస్థల భూములు సమాజ ఆస్తి. వీటి రక్షణ కోసం పటాన్చెరు వాసులంతా ముందుకు రావాలని ఆ స్కూల్లో చదువుకున్న 1995 బ్యాచ్ పూర్యర్వ విద్యార్థులు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కే.సుజాత గారు, బిజెపి సీనియర్ నేత (జిల్లా మహిళా మోర్చా , దిశ కమిటీ సభ్యులు), రాజశేఖర్ రెడ్డి నరేష్ కుమార్ రాజ్ నాగసాని, ఎం రామ్మోహన్ , ఇర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 న జరిగే అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి.





**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 13వ తారీకు నాడు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది**

**మండల ప్రజలు భారీగా తరలి రావాలి**

**ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హెల్త్ మినిస్టర్. దామోదర రాజనర్సింహం**

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఆధ్వర్యంలో**

**అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు.**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14న జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల నాయకులు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏప్రిల్ 13వ తేదీ నాడు ఉదయం 11:00 గంటలకు మండలంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించే కార్యక్రమాలకు నవాపేట్ మండల చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావాలని తెలిపారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, హెల్త్ మినిస్టర్ మాజీ డిప్యూటీ సీఎం, దామోదర రాజనర్సింహం చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఏప్రిల్ 5వ తారీఖు నాడు బాబు జగ్జీవన్ రావు జయంతిని ఎంత ఘనంగా నిర్వహించారు ఏప్రిల్ 11 వ తారీకు జరిగే జ్యోతిరావు పూలే జయంతిని కూడా అలాగే జరిపించాలని అదేవిధంగా ఏప్రిల్ 14వ తేదీ నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కూడా ఘనంగా నిర్వహించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మహనీయులు అందరూ ఒక మాల మాదిగ కాకుండా ప్రతి ఒక్కరికి రిజర్వేషన్ తీసుకువచ్చారని ఈ కార్యక్రమానికి ప్రతి కులానికి చెందిన నాయకులు సంఘాలు పాల్గొనాలని సంఘ పెద్దలు తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క సంఘ నాయకులు గ్రామాల్లో ఉన్న నాయకులు అందరు పాల్గొనాలని. వికారాబాద్ మండల సీనియర్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు. ఆనందం, దళిత అవార్డు గ్రహీత శివరాజ్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గుట్ట కింది రవికుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్, వికారాబాద్ మండల ఇన్చార్జ్ ఎమ్మార్పీఎస్ చిటిగిద్ద. కిష్టయ్య, కోశాధికారి నింగి జాన్, సంఘ సీనియర్ నాయకులు, గేట్ వనంపల్లి మాజీ సర్పంచ్ రత్నం, గణపురం శ్రీనివాస్, శాంత కుమార్, మాజీ ఎంపీటీసీ మర్పల్లి దేవయ్య, బర్ల నర్సింలు, మేనేపల్లి అంజయ్య, ఏసుదాసు,తిమ్మారెడ్డి పల్లి.నర్సింలు, కేశవపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతి నిది**

శుక్రవారము జిల్లాలోని మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ ఎస్సి బాలుర వసతి గృహాన్ని సందర్శించి తరగతి తరగతి గదులు, భోజనశాల, వంట గదులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో వంటశాల, సామాగ్రి నిల్వగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని,ఈ క్రమంలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిగది లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతం , సిబ్బంది , వసతి గృహం లో ఉండే మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరము వికారాబాద్ పట్టణం లోని ఇందిరా నగర్ రేషన్ షాప్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ప్రజలకు సరఫరా అవుతున్న నిత్యావసర సరుకులు, బియ్యం, చక్కెర, తదితర వస్తువుల పంపిణీ విధానాన్ని సమీక్షించారు. స్టాక్ రిజిస్టర్, పంపిణీ రికార్డులను పరిశీలించి సరుకులు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని తనిఖీ చేశారు.లబ్ధిదారులకు ఏప్రిల్, మే , జూన్ మూడు నెలలకు సంబంధించి బియ్యాన్ని ఒకేసారి తూకం చేసి ఇచ్చే విధానాన్ని పరిశీలించారు. నాణ్యమైన సరుకులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.తదనంతరము జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్స, ఔషధాల లభ్యతపై సమగ్రంగా పరిశీలించారు. వివిధ వార్డులు, అత్యవసర విభాగం, ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను తనిఖీ చేశారు.రోగులకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సి వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి,డి ఎం సి ఎస్ మురళీకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సుపరింతెన్డెంట్ రాజ్య లక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న.

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తూ ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగించుకొని చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్షణాలు ఎంచుకొని వాటి సాధన దిశగా అడుగులు వేయాలని తెలిపారు.కళాశాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని అన్నారు.




## భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయండి.

### నగర మేయర్ గుండు సుధారాణి.

### హనుమకొండ జిల్లా కలెక్టర్ తో కలిసి భద్రకాళి బండ్ పనుల పురోగతి పరిశీలన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్/బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్తో కలిసి 29వ డివిజన్ పరిధిలో భద్రకాళి బండ్‌పై జరుగుతున్న పనులను, అలాగే 12 మోరీల వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మేయర్, కలెక్టర్‌లు డీసిల్టింగ్ పనులను పరిశీలించారు.అనంతరం పోతన నగర్‌లో కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను సందర్శించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఈఈ రవి కుమార్, డీఈలు రాజ్ కుమార్, సంతోష్ కుమార్, ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు అంకితభావంతో పనిచేయాలి.

### ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

### సర్పంచ్ లతో సమావేశాన్ని నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల, నడికుడ,దామెర, ఆత్మకూరు మండలాల పరిధిలోని సర్పంచ్ లు అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి కోసం నూతన సర్పంచులు అంకితభావంతో పనిచేయాలి అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.ప్రజలతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలి అని,ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరేలా సమర్థంగా అమలు చేయాలి అన్నారు.అలాగే ఎండాకాలంలో నీటి ఎద్దడి నివారణకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి అని,మిషన్ భగీరథ నీటి సరఫరా,బోరు బావుల మరమ్మతులు, పైప్‌లైన్ లీకేజీల అరికట్టడం, తదితర చర్యలు చేపట్టాలని అన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం "ప్రజా పాలన -- ప్రగతి పాలన" కార్యక్రమం భాగంగా యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య అవగాహన పెంపొంది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటరీ విధానం కీలక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. పార్లమెంట్ నిర్వహణ విధానం, చర్చల శైలి, చట్టాల రూపకల్పన ప్రక్రియ గురించి యువతకు స్పష్టమైన అవగాహన అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. యువతలో బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని వివరించారు.యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులు సభ్యులుగా, స్పీకర్ పాత్రలుగా వ్యవహరించి పార్లమెంటరీ చర్చలను అనుకరించారు. వివిధ సామాజిక, ఆర్థిక అంశాలపై చర్చలు నిర్వహించి తమ వాక్చాతుర్యాన్ని ప్రదర్శించారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమస్యలపై అవగాహన, తర్కబద్ధ ఆలోచనా శక్తి మరింత బలపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ జితేందర్, డాక్టర్ సరిత, డాక్టర్ శేషు, శ్రీలత, డాక్టర్ నహీదా పర్వీన్, డాక్టర్ పి సరిత పాల్గొన్నారు.




## ఐటిఐ లో మిత్రులందరికీ ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఐటిఐ ప్రిన్సిపల్ ఆర్.నరేంద్రబాబు


**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



వికారాబాద్ ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ ఎ.టి.సి/ ఐ.టి.ఐ లో ఏప్రిల్: 13 ,2026 సోమవారం ఉదయం 10:00 గంటలకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ ( పి ఎం ఎన్ ఏ ఎం ) నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.నరేంద్రబాబు తెలిపారు. ఈ ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ నందు వివిధ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఐటిఐ, ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అప్రెంటిషిప్ మేళ కు వచ్చేవారు పదవ తరగతి మరియు ఐటిఐ మార్క్స్ మెమో, కుల దృవీకరణ సర్టిఫికేట్ తో పాటు పూర్తి వివరాలతో కూడిన బయోడేటా ఫారాన్ని తీసుకొని రావాల్సిందిగా అదే విధంగా ఏదైనా సమాచారం కోసం 9177472488 ను సంప్రదించగలరు అని ప్రిన్సిపల్ ఆర్.నరేంద్ర బాబు ప్రకటనలో తెలిపారు.

## 108 & 102 వాహన సేవలను జీవీకే ఈఎంఆర్ గ్రీన్ హెల్త్ సర్వీస్ కేంద్ర కార్యాలయం ఆడిటర్ ఫయాజ్ ఆకస్మికతకి తనిఖీ

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 10, నీలగిరి వార్త న్యూస్:**



అన్నపురెడ్డిపల్లి మండల108 అంబులెన్స్ మరియు 102 వాహన సేవలను జీవీకే ఈఎంఆర్ గ్రీన్ హెల్త్ సర్వీస్ కేంద్ర కార్యాలయం, హైదరాబాదు నుండి వచ్చిన ఆడిటర్ ఫయాజ్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఉన్న మెడికల్ పరికరాల పనితీరు, మందుల నిల్వలు, వాటి గడువు తేదీలు, నిర్వహణ రికార్డులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అలాగే అత్యవసర కేసుల నిర్వహణ విధానం, సేవల సమయపాలన, సిబ్బంది పనితీరును కూడా సమీక్షించారు. మందుల నిర్వహణ సక్రమంగా ఉండటం, మెడికల్ పరికరాలు సమర్థంగా పనిచేయడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరును మెచ్చుకుని, ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 108 మేనేజర్ మనోహర్, ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ పాల్గొన్నారు. విధి నిర్వహణలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ పద్మ,కళాధర్ , వాహన పైలెట్స్ రాజా,సురేష్ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు.....

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పట్టణంలోని పలువురు పేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యానికి వెచ్చించిన మొత్తానికి గౌరవ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండిఆర్థిక సహాయం కోరుతూ సమర్పించిన దరఖాస్తులను మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ముఖ్యమంత్రి కార్యాలయంనకు సిఫారసు చేసి పంపించి, అట్టి పేదలకు గౌరవ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. నేడు బస్వరాజు సారయ్య నివాసంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందించడం జరిగింది.22 మంది లబ్ధిదారులకు 16 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేర్కొంటూ, పేదలకు ఆర్థిక సహాయం అందించుటకు వారి అభ్యున్నతికి పాటు పడడానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలియజేశారు. గౌరవ సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం కోరువారు నేరుగా తనను సంప్రదించి దరఖాస్తులను అందించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్, పీసీసీ సభ్యులు నల్లగొండ రమేష్, నగర మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్,జన్ను రవి, ధూపం సంపత్, జన్ను వరుణ్ బిల్లా శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోరంట్ల రాజు, యూత్ కాంగ్రెస్ తూర్పు అధ్యక్షులు ఎండి సలీం, ఎన్ ఎస్ యు ఐ నగర మాజీ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ సోమలక్ష్మి, ఓ బీసీ సెల్ కోఆర్డినేటర్ కోదాటి అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాముల బాబు బొలుగోడ్డు శ్రీనివాస్, భైరబోయిన చంద్రమౌళి, జంజీరాల వేణు, వెల్దండి లక్ష్మణ్, కేశెట్టి వేణు, తోట బాలరాజు, ఈటల ఉమేందర్, ఈసంపల్లి ప్రభాకర్, గుండేటి సతీష్, గజ్జల లింగమూర్తి, కొత్తపల్లి రాజ్ కుమార్ చిరంజీవి, ఎండి మస్తాన్ డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ కుమార్ మంద సన్నీ ఇనుగాల బాబు బత్తుల వినోద్ కుమార్ ఐలోని వెంకన్న కుసుమ మురళి బండ్ల సురేందర్ ఎండి పాషా, ప్రదీప్, మార్త ఆంజనేయులు నరిగే శ్రీనివాస్, నెల్లుట్ల ఎల్లయ్య, పెండ్యాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

